ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 08.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు గుజరాత్, మహారాష్ట్రలలో పర్యటించి, పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.

2. లోక్‌సభలో, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు - మహిళా రాజకీయ నాయకత్వానికి కొత్త మార్గాలను చూపిస్తాయని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు.

3. ఈరోజు అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

4. 2026 ఆసియా క్రీడలు జపాన్‌లోని ఐచి-నగోయాలో ఈ నెల 19 నుండి అక్టోబర్ 4 వరకు జరగనున్నాయి.

--------------------------------

**REV. PM GUJARAT MAHARASHTRA VISIT**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు గుజరాత్, మహారాష్ట్రలలో పర్యటిస్తారు. గుజరాత్‌లోని వడోదర నుంచి 35 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అహ్మదాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ.. వెస్ట్రన్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ WDFC మూడు ముఖ్యమైన విభాగాలను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించి దేశానికి లాంఛనంగా అంకితం చేస్తారని తెలిపారు.

**BYTE- ASHWINI VAISHNAW**

ప్రధాన మంత్రి మహారాష్ట్రలో ని ముంబైలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ GFF 2026ను ప్రారంభించి ప్రసంగిస్తారు. డిజిటల్ చెల్లింపులు, ఆర్థికంగా దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి, సామర్థ్యాన్ని ఫలితాలుగా మార్చడానికి GFF 2026 దోహదపడుతుంది. పౌరులు, సంస్థలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థల కోసం విశ్వసనీయమైన, ఫలితాలను సృష్టించడంలో AI, ఆర్థిక, క్వాంటం టెక్నాలజీలు, ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయనే అంశాలపై ఈ సదస్సులో చర్చిస్తారు.

**NSD**

--------------------------------

## BIRLA- NCW WORKSHOP

లోక్‌సభలో, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు మహిళా రాజకీయ నాయకత్వానికి కొత్త మార్గాలను చూపిస్తాయని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. రాజకీయ, పరిపాలనా, సామాజిక రంగాలలో కొత్త తరానికి చెందిన మహిళా నాయకులు ఉద్భవించేలా రాబోయే సంవత్సరాలు సాక్ష్యంగా నిలుస్తాయని బిర్లా చెప్పారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్ (NCW) నిర్వహించిన 'జెండర్-రెస్పాన్సివ్ గవర్నెన్స్' అనే అంశంపై రెండు రోజుల అఖిల భారత సామర్థ్య పెంపుదల వర్క్ షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన... దేశ జనాభాలో దాదాపు సగానికి పైగా ఉన్న మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత లేకుండా భారత్ అభివృద్ధి చెందిన దేశం అనే లక్ష్య సాధన దిశగా ముందుకు సాగలేదని అన్నారు. ముఖ్యంగా వెనుకబాటుతనం, కష్టాలను ఎదుర్కొంటున్న మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయగల ప్రభావవంతమైన విధానాలు, పథకాలు, శాసనపరమైన చర్యలపై చర్చించాలని ఆయన మహిళా శాసనసభ్యులకు పిలుపునిచ్చారు.

**NSD**

--------------------------------

## INDIA - 6G NETWORK

భవిష్యత్ లో 6జి నెట్‌వర్క్ ల అభివృద్ధిని తీర్చిదిద్దడానికి ఉద్దేశించిన అంతర్జాతీయ చర్యల్లో అమెరికాతో సహా 24 దేశాల గ్రూప్ లో భారత్ కూడా భాగస్వామ్యం అయ్యింది. తర్వాతి తరం నెట్‌వర్క్ లు ఉమ్మడి భద్రతా ప్రయోజనాలను ప్రతిబింబించేలా, పోటీతత్వాన్ని బలపరిచేలా, నూతన ఆవిష్కరణల్లో 24 దేశాలతో కలిసి భారత్ చేరిందని అమెరికా వాణిజ్య శాఖ వెల్లడించింది. అమెరికాలోని మయామిలో జరిగిన జి20 ఇన్నోవేషన్ మినిస్టీరియల్ సదస్సు సందర్భంగా కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద, అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్‌ను కలుసుకున్న తర్వాత ఈ ప్రకటన వెలువడింది. ఈ ఇద్దరు నాయకులు 6జి సాంకేతికత భవిష్యత్తు గురించి, తర్వాతి తరం టెలికమ్యూనికేషన్స్ నెట్‌వర్క్ ల అభివృద్ధిలో అంతర్జాతీయ సహకారం ప్రాముఖ్యత గురించి చర్చించారు.

**NSD**

--------------------------------

**GOYAL-LUXEMBOURG DPM**

లక్సెంబర్గ్ ఉప ప్రధాని జేవియర్ బెటెల్ న్యూఢిల్లీలో వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ తో సమావేశమయ్యారు. లాజిస్టిక్స్, AI, డిజిటల్ టెక్నాలజీస్, అంతరిక్షం, ఆర్థిక సేవలు, వ్యర్థాల నిర్వహణ వంటి కీలక రంగాలలో భారత్-లక్సెంబర్గ్ సహకారాన్ని బలోపేతం చేయడం గురించి సమావేశంలో చర్చించినట్లు గోయల్ తెలిపారు. భారత్-లక్సెంబర్గ్ ఆర్థిక సంబంధాలను మరింతగా బలోపేతం చేయడానికి, రెండు వైపులా ఉన్న వ్యాపారాలకు కొత్త అవకాశాలను సృష్టించడానికి తాను ఎదురుచూస్తున్నానని మంత్రి తెలిపారు.

**NSD**

--------------------------------

**LITERACY DAY**

ఈరోజు అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. అక్షరాస్యత ప్రాముఖ్యతను వ్యక్తులకు, సమాజానికి తెలియజేయడానికి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 1966లో యునెస్కో జనరల్ కాన్ఫరెన్స్ 14వ సెషన్‌లో ఈ దినోత్సవాన్ని ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ అక్షర జ్ఞానం అందేలా అవగాహన

కల్పించడం, నిరక్షరాస్యతను నిర్మూలించడం ఈ రోజు ప్రధాన ఉద్దేశ్యంగా ఉంది.

**NSD**

---------------------------------

**JOSHI- LITERACY DAY**

విద్య ద్వారానే జ్ఞానానికి, అవకాశాలకు, మెరుగైన భవిష్యత్తుకు తలుపులు తెరుచుకుంటాయని కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. విద్య పరివర్తన శక్తిని వేడుకగా జరుపుకోవాలని అభ్యాసన ప్రయాణంలో ఎవరూ వెనుకబడిపోకుండా చూసేందుకు తమ నిబద్ధతను పునరుద్ధరించుకోవాలని జోషి కోరారు. విద్యావంతులైన, సాధికారత కలిగిన పౌర సమాజమే 'వికసిత్ భారత్ కు బలమైన పునాది అని ఆయన పేర్కొన్నారు.

**NSD**

---------------------------------

**CHEMO DAY-CARE UNIT**

కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు మధ్యప్రదేశ్‌లోని విదిశలోని అటల్ బిహారీ వాజ్‌పేయి మెడికల్ కాలేజీలో కీమోథెరపీ డే-కేర్ యూనిట్‌ను ప్రారంభిస్తారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజేంద్ర శుక్లా, వైద్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కొత్త యూనిట్ క్యాన్సర్ రోగులకు మెరుగైన కీమోథెరపీ సేవలను అందిస్తుంది.

**NSD**

---------------------------------

**PM-BHUPEN HAZARIKA**

భారతరత్న డాక్టర్ భూపేన్ హజారికా జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ఆయనకు నివాళులర్పించారు. డాక్టర్ హజారికా గొంతు అస్సాం ఆత్మను, ఈశాన్య రాష్ట్రాల స్ఫూర్తిని దేశం మొత్తానికి చాటిచెప్పిందని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

భూపేన్ సంగీతం అస్సామీ సంస్కృతిని ప్రపంచ వేదికపైకి తీసుకువెళ్లిందని, ఆయన గేయాలు - సమాజాన్ని ఐక్యంగా ఉంచిన జీవన విలువలను ప్రతిబింబించాయని అమిత్ షా పేర్కొన్నారు.

డాక్టర్ హజారికా గొప్ప సాంస్కృతిక ప్రతీక, దార్శనికుడని, ఆయన తన సంగీతం ద్వారా భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని సుసంపన్నం చేశారని రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు.

**NSD**

--------------------------------

**KIRTI VARDHAN - INDIAN DIASPORA**

విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ సౌదీ అరేబియాలో పర్యటించిన సమయంలో అక్కడి ప్రవాస భారతీయులతో సంభాషించారు. రాయబార కార్యాలయం ఆధ్వర్యంలో ఆల్ ఇండియా స్టీరింగ్ కమిటీ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, సంస్కృతి రంగాలలో భారత్, సౌదీ అరేబియా సంబంధాలను బలోపేతం చేయడంలో భారతీయ సమాజం అందిస్తున్న సహకారాన్ని కీర్తి వర్ధన్ సింగ్ ప్రశంసించారు. వికసిత్ భారత్ 2047 కల సాకారానికి కృషి చేయాలని ఆయన వారిని కోరారు.

**NSD**

--------------------------------

**ASIAN GAMES 2026**

2026 ఆసియా క్రీడలు జపాన్‌లోని ఐచి-నగోయాలో ఈ నెల 19 నుండి అక్టోబర్ 4 వరకు జరగనున్నాయి. అయితే, ప్రారంభ వేడుకకు తొమ్మిది రోజుల ముందుగానే, ఈనెల 10 నుంచే క్రీడా పోటీలు ప్రారంభమవుతాయి.

ఈనెల 17న టెక్‌బాల్‌తో భారత్ పోటీల్లో పాల్గొంటుంది. ఈనెల 18న క్వార్టర్ ఫైనల్స్ లో భారత మహిళల క్రికెట్ జట్టు జపాన్‌తో తలపడుతుంది.

సెప్టెంబర్ 20 నుండి ఇచినోమియా సిటీ మున్సిపల్ జిమ్నాసియంలో జరిగే బ్యాడ్మింటన్ పోటీలలో పీవీ సింధు భారత్ కు ప్రాతినిధ్యం వహిస్తారు.

ఒలింపిక్ పతక విజేత మీరాబాయి చాను ఐదుగురు సభ్యుల భారత వెయిట్‌లిఫ్టింగ్ జట్టుకు నేతృత్వం వహిస్తారు. డబుల్ ఒలింపిక్ పతక విజేత మను భాకర్ షూటింగ్ లో, పారిస్ 2024 కాంస్య పతక విజేత అమాన్ సెహ్రావత్ కుస్తీలో పాల్గొంటారు.

**NSD**

--------------------------------

**IMD WEATHER**

రాగల రెండు రోజుల్లో దేశ ఈశాన్య ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లలో ఈరోజు ఇటువంటి వాతావరణ పరిస్థితులే నెలకొనే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. అండమాన్ నికోబార్ దీవులు, బీహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, తెలంగాణలో రాగల రెండు రోజుల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కేరళ, మాహేలో వేడి, ఉక్కబోత వాతావరణం ఉంటుందని కూడా వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

--------------------------------

**PM GUJARAT MAHARASHTRA VISIT**

Prime Minister Narendra Modi will visit Gujarat and Maharashtra today.

In Gujarat, Prime Minister will lay the foundation stones, inaugurate and dedicate to the nation various development projects worth over 35 thousand crore rupees from Vadodara. Mr Modi will also dedicate to the nation three important sections of the Western Dedicated Freight Corridor (WDFC), marking completion of the project. Talking to media persons at Ahmedabad airport, Union Minister Ashwini Vaishnaw said that this mega-project has now been fully completed and will be formally dedicated to the nation by the Prime Minister.

**(BYTE- ASHWINI VAISHNAW)**

"***A major highlight of the PM's visit will be the dedication of three key sections of the Western Dedicated Freight Corridor spanning 326 route kilometers. Built at a cost exceeding ₹20,700 crore, this marks the full completion and operationalization of the***

***Freight Corridor network. The Prime Minister will also flag off freight train services from New Sanand, New Makarpura, New Umbergaon, and New JNPT, along with a new passenger train service between Tanda Road and Vadodara, connecting remote tribal regions of Alirajpur to the national rail grid. In addition, Mr Modi will also lay the foundation stone for three railway expansion projects worth over ₹9,700 crore and three National Highway projects costing around ₹1,780 crore to ease congestion and boost connectivity across Gujarat and Madhya Pradesh. He will also launch various civic and infrastructure projects of Gujarat Government worth ₹2,600 crore, including a 110 Megawatt floating solar plant at Kadana Dam and PMAY housing units. Later, the PM will also visit Navsari to inaugurate the BJP's new AI-enabled, high-tech office in Navsari."***

In Maharashtra, the Prime Minister will inaugurate the Global Fintech Fest (GFF) 2026 in Mumbai and address the gathering. The theme of GFF 2026 is, "Potential to Impact: Agentic AI, Tokenisation, Quantum - Trusted, Connected, Global Systems for Inclusive Finance." The GFF 2026 seeks to build on India's leadership in digital payments and financial inclusion and move from potential to impact. The discussions will focus on how AI, programmable finance, quantum technologies and other critical and emerging technologies can create trusted, inclusive and measurable outcomes for citizens, enterprises and economies globally.

Since 2020, Global Fintech Fest has emerged as a leadership platform, bringing together policymakers, regulators, central banks, financial institutions, fintechs, technology companies, investors, academia and other global stakeholders to discuss and shape the future of finance. The seventh edition will run till 11th September 2026 in Mumbai.

**SANJIO EP-I 07.09.2026**

**GOYAL-LUXEMBOURG DPM**

Deputy Prime Minister of Luxembourg Xavier Bettel, today met Commerce and Industry Minister Piyush Goyal in New Delhi. In a social media post, Mr Goyal said that during the meeting they discussed strengthening India-Luxembourg cooperation across key areas including, logistics, AI and digital technologies, space, financial services and waste management. The Minister said that he looks forward to deepening India-

Luxembourg economic ties and creating new opportunities for businesses on both sides.

**SAKLEN/2107**

**SANJIO EP-1 07/09/2026**

**BIRLA- NCW WORKSHOP**

Lok Sabha Speaker Om Birla has said that thirty three per cent reservation for women in the Lok Sabha and State Legislative Assemblies will open new avenues for women's political leadership. Mr Birla said that the coming years would witness a new generation of women leaders emerging across political, administrative, and social spheres. The Lok Sabha Speaker stated this while inaugurating a two-day All-India Capacity Building Workshop on the theme -Gender-Responsive Governance, organized by the National Commission for Women at Faridabad, Haryana today. He mentioned that the focus must now shift from merely providing support and opportunities to women towards enabling them to actively shape policies, programmes, and laws. Mr Birla said, India cannot progress towards the goal of a developed nation without the economic and social empowerment of its women, who constitute nearly half of the country's population. He called upon women legislators to deliberate on effective policies, schemes, and legislative measures that can strengthen women economically and socially, particularly those facing deprivation and hardship. Emphasizing the importance of dialogue in a vibrant democracy, Mr Birla said that the challenges and aspirations of the people are best addressed through continuous discussion and consultation. Referring to the constitutional commitment to equality and various legislative measures undertaken for women's safety, empowerment, and self-reliance, he highlighted that institutions such as the NCW have an important role in identifying emerging challenges and facilitating solutions.

**<><> Anand/ 2036**

**INDIA - 6G NETWORK**

India has joined the United States and 24 other countries in an international initiative aimed at shaping the development of next-generation 6G networks. In a social media post, the US Department of Commerce said, India had joined the US and 24 other countries in an effort to ensure that next-generation networks reflect shared security interests, strengthen competitiveness and drive innovation. The announcement came after Union Minister of State for Commerce and Industry Jitin Prasada met

US Commerce Secretary Howard Lutnick on the sidelines of the G20 Innovation Ministerial in Miami, United State. The two leaders discussed the future of 6G technology and the importance of international cooperation in developing next-generation telecommunications networks.

**SHUKLA MP-I 08.09.2026**

**IMD - WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over North Eastern parts of India during the next two days. According to IMD, similar weather conditions are also likely to prevail over Bihar, East Madhya Pradesh, East Uttar Pradesh, Odisha and West Bengal today. Meanwhile, Andaman and Nicobar Islands, Bihar, Odisha, Sub Himalayan West Bengal, Sikkim and Telangana are expected to witness thunderstorms accompanied with lightning and gusty winds during the next two days. The Met Department has also predicted hot and humid weather over Kerala and Mahe today.

**ARZOO/0743**

**SHUKLA MP-I 08.09.2026**

**KIRTI VARDHAN - INDIAN DIASPORA**

Minister of State for External Affairs, Kirti Vardhan Singh interacted with the Indian community in Saudi Arabia during his visit to the country. In a social media post, he informed that the meeting took place at an event organised by the All-India Steering Committee under the patronage of the Embassy. Mr Singh lauded the Indian community's invaluable contribution to strengthening India and Saudi Arabia ties across trade, investment, energy and culture. He also encouraged them to contribute to the realisation of Prime Minister Narendra Modi's vision of a Viksit Bharat 2047.

**ARZOO/0812**

**SHUKLA MP-I 08.09.2026**

**JOSHI- LITERACY DAY**

On International Literacy Day, Education Minister Pralhad Joshi today said that literacy opens the door to knowledge, opportunity and a better future. In a social media post, Mr Joshi urged citizens to celebrate the transformative power of education and renew thier commitment to ensuring that no one is left behind in the journey of learning. He said that an educated and empowered citizenry is the strongest foundation for a Viksit Bharat.

**ARZOO/0814**

**SHUKLA MP-I 08.09.2026**

**HM- BHUPEN HAZARIKA**

Home Minister Amit Shah today paid tributes to the Bharat Ratna Dr Bhupen Hazarika on his birth anniversary. In a social media post, Mr Shah said that Bhupenda's music carried Assamese culture onto the world stage in all its diversity, and his lyrics mirrored the ethos that has kept society united through the ages. He said that his immortal legacy will continue to inspire the vision of nation-building.

**<><>ARZOO/0830HRS**

**BISHAL DP-I 08.09.2026**

**RAJNATH - BHUPEN HAZARIKA**

Defence Minister Rajnath Singh today paid tributes to renowned Singer and former Member of the Assam Legislative Assembly, Bharat Ratna Dr. Bhupen Hazarika on his birth anniversary. In a social media post, Mr Singh said that Dr. Hazarika, a towering cultural icon and visionary, gave voice to the soul of Assam and enriched India’s cultural heritage through his music and profound humanism. The Defence Minister noted that Dr. Hazarika’s timeless compositions reflect the ideals of compassion, harmony and social justice, resonating with generations across the country.

**<><><> VISHNU/0945 HRS**

**SJA NP-II**

**07.09.2026**

**ASIAN GAMES 2026**

The Asian Games 2026 will be held in Aichi-Nagoya, Japan, from September 19 to October 4.  Sporting action, however, begins on September 10, nine days before the opening ceremony.

India's campaign is scheduled to begin with teqball on September 17, while the Indian women's cricket team will open against Japan in the quarter-finals on September 18.

India will defend both the men's and women's titles in cricket and kabaddi, while the Indian men's team in hockey will also enter the continental multi-sport meet as the defending champions.

Two-time Olympic medallist PV Sindhu will headline India's badminton challenge at the Ichinomiya City Municipal Gymnasium from September 20.

Olympic medallist Mirabai Chanu will lead India's five-member weightlifting squad, while double Olympic medallist Manu Bhaker will be among the country's leading shooters and Paris 2024 bronze medallist Aman Sehrawat will feature in wrestling.

India's boxers will arrive in Aichi-Nagoya after a record-breaking Commonwealth Games campaign, where they won 10 medals - seven gold and three silver.

Olympic medallist Lovlina Borgohain and Commonwealth Games champion Sakshi Chaudhary are among the Indian boxers in the squad.

Athletics, to be held from September 24 to 29, will feature over 70 Indian track and field athletes.

**<><>SJA/NET/2334 HRS**

**BISHAL DP-I 08.09.2026**

**PM-BHUPEN HAZARIKA**

Prime Minister Narendra Modi today paid tribute to renowned Singer and former Member of the Assam Legislative Assembly, Bharat Ratna Dr

Bhupen Hazarika on his 100th birth anniversary. In a social media post, Mr Modi said that Dr Hazarika's voice carried the soul of Assam and the spirit of the Northeast to the entire nation. He noted that the legendary singer's songs brought people closer and through his music, Dr Hazarika beautifully gave expression to the thoughts and aspirations of countless people. The Prime Minister also recalled attending the start of his birth centenary celebrations in Guwahati last year. He said that Dr Hazarika life and work will continue to inspire generations.

**<><>SAUMYA/VISHNU/1038 HRS**

**BISHAL::BK DP-I 08.09.2026**

**CHEMO DAY-CARE UNIT**

Union Ministers Shivraj Singh Chouhan and Dr. Jitendra Singh will inaugurate a Chemotherapy Day-Care Unit today at Atal Bihari Vajpayee Medical College in Vidisha, Madhya Pradesh. State Deputy Chief Minister Rajendra Shukla will also attend the programme. The event will begin at 1 PM and doctors, officials and public representatives will be present. The new unit will provide better and more organised chemotherapy services to cancer patients. After the inauguration, the Union Ministers will also visit the centre and review the facilities available there.

**ABHINAV GOEL/BHOPAL/MAIL 0828 HRS**